1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2  సంచిక : 10  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 21 నవంబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 10 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 21 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు


- వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని మండిపాటు
- అప్పుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- మేం చేసిన పనులు చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నాడని ఆరోపణ
- మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా
- తల్లి, చెల్లి పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం
- చంద్రబాబు ఎప్పుడైనా తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని ప్రశ్న
- తల్లిదండ్రులకు కనీసం రెండు పూటలు భోజనం పెట్టాడా? అన్న జగన్

**అమరావతి**

చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని... ఆయనలో ఎప్పటికీ మార్పు రాదని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అబద్ధాలనే నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని - మిగతా3లో

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

- 150 రోజుల పాలనపై సభలో చంద్రబాబు
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు..
- రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోంది: చంద్రబాబు
- రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామన్న చంద్రబాబు
- రూ. 75 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని వెల్లడి
- అన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచుతామన్న సీఎం
- బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా
- ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు
- వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ
- రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య



**అమరావతి**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా 150 రోజుల పాలనపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్ధాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను - మిగతా3లో



## మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

- ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది.
- ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ
- ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం
- 272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్‌ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది




## ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

- సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలు
- "అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు
- ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు
- దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి"
- ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం



## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం

- రంగంలోకి పోలీసులు
- ఒడిశా స్టేట్ ఒపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్‌ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలి
- జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయం
- ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే అరోపణలు

## లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయాలు..

పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం

దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం

కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం

ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం



## గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ

- నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది
- ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినానా పొడుస్తాం అనుకుంటున్నారు
- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారింది
- ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు



## ఆ ఇద్దరినీ అరెస్టు చేయాల్సిందే..

- వైఎస్ షర్మిల డిమాండ్
- వర్రా రవీందర్ రెడ్డి కేసులో అవినాశ్ ను విచారించాలి
- తమపై కించపరిచే పోస్టులు పెట్టించింది అవినాశ్ రెడ్డి అని పోలీసులు నిర్ధారణకు వచ్చారన్న షర్మిల
- సజ్జల భార్గవరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్న
- తెర వెనకున్న వారిని అరెస్ట్ చేయకపోతే న్యాయం జరగదని వ్యాఖ్య

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పలు ఘటనలపై కూటమి ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. సోషల్ మీడియాలో గత ఐదేళ్లుగా పోస్టులతో రెచ్చిపోయిన ప్రతీ ఒక్కరినీ టార్గెట్ చేస్తోంది. అయితే ఇందులో కొందరిని మాత్రం చూసీ చూడనట్లుగా వదిలేస్తోందన్న విమర్శలు - మిగతా3లో



# మంచి నీటి సమస్యను తీర్చే బాధ్యత తనదే

- చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది
- రక్షిత మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు అని వ్యాఖ్యానించిన డిప్యూటీ సీఎం
- గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారు
- విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయం
- గత ప్రభుత్వం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు
- రక్షిత మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు
- తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబే కారణం
- వైసీపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసిందని ఆగ్రహం



**అమరావతి**

తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి ఏపీ సీఎం చంద్రబాబే కారణమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసి ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం ఏపీని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకెళ్లిందని ఆరోపించారు. కానీ భవిష్యత్తు పట్ల చంద్రబాబు ఓ నమ్మకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. అందరిలోనూ నమ్మకాన్ని తెచ్చిన సీఎంకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. వైసీపీ దోపిడీ, అరాచకాలను చూసే ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో పూర్తిగా సంతృప్తి చెందామన్నారు. రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి దిశగా వెళ్తోందని - మిగతా3లో

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

-మొదటిపేజీ తరువాయి


నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు.

ఆ బాధ్యత నాపై ఉంది...

“వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం” అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని



రోడ్లను తయారుచేస్తామని చెప్పారు. రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు.

**సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు...**

ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. “మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం” అని తెలిపారు.

అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు.

**వారి జోలికొచ్చారో ఖబడ్దార్...**

ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా: చంద్రబాబు మాస్ వార్నింగ్ మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు.

అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.

# మంచి నీటి సమస్యను తీర్చే బాధ్యత తనదే

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

**మంచినీటి సమస్యను తీర్చే బాధ్యత నాదే**

రాష్ట్రంలో మంచినీటి సమస్యను తీర్చే బాధ్యత తనదేనని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. రక్షిత మంచి నీరు ప్రతి ఒక్కరి హక్కు అన్నారు. జలజీవన్ మిషన్‌పై ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని, కిడ్నీ సమస్యలు తగ్గిస్తామన్నారు. పాడైన ఆర్వో ప్లాంట్లను పునరుద్ధరిస్తామన్నారు.

వరుస దోపిడీలు, అరాచకాలే వైఎస్సార్‌సీపీ సర్కారు నుంచి కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇంతటి విపత్కర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సమర్థ నాయుకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. కూటమి ప్రభుత్వం 150 రోజుల ప్రగతిపై శాసనసభలో జరిగిన చర్చలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రం త్వరలోనే ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయం**



గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారని పవన్ విమర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయమని తెలిపారు. సామాజిక మాధ్యమాల విషయంలో అసభ్యకరమైన పోస్టుల విషయంలోనూ కఠినంగా వ్యవహరించారని అన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్?సీపీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలపైనా అసభ్యకరమైన పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులమని చెప్పుకునే గూండాలకు గట్టి హెచ్చరిక చేసిన సీఎం, హోం మంత్రికి పవన్ ధన్యవాదాలు తెలిపారు. ఇసుక, బెల్టు దుకాణాలు ఇతర అంశాలపై సీఎం ఆశయాలను నెరవేర్చేలా మంత్రులంతా పనిచేస్తామని హామీ ఇస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు.

గత ప్రభుత్వం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు: రక్షిత మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. జలజీవన్ మిషన్?పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. నిర్దేశిత సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా రక్షిత తాగునీటిని అందించేలా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. రక్షిత తాగునీటి సరఫరా కోసం గత ప్రభుత్వం కనీసం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదని అన్నారు. కేంద్రం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్?ను రాష్ట్రంలో విస్తృత పరుస్తామని తెలిపారు. అధికారులు కట్టుదిట్టంగా జలజీవన్ మిషన్ పథకాన్ని అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాల్సిందిగా సూచించారు. కలుషిత నీరు తాగటం వల్ల ఉద్దానం, ప్రకాశం జిల్లా, ఎన్టీఆర్ ఎగువ ప్రాంతాల్లోని ప్రజలు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం వినియోగించుకోవటంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలవాలని అన్నారు. 2027 వరకూ జలజీవన్ మిషన్ పథకాన్ని కేంద్రం పొడిగించిందని గడువులోగా దీన్ని సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు తాగునీరు అందించాలన్న సంకల్పం అందరిలోనూ ఉండాలని అన్నారు.

# మెగా సిటీతో మారనున్న రూపురేఖలు

**గుంటూరు:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అమరావతికి మంచి రోజులు వచ్చాయి. ఇప్పటికే కీలక ప్రాజెక్టులు మంజూరు అయ్యాయి. వాటికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మెగా సిటీని అభివృద్ధి చేయాలని ప్లాన్ చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థికంగా ఎదగడానికి వడివడిగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమరావతిపై ఫోకస్ పెట్టిన కూటమి ప్రభుత్వం.. తాజాగా మెగా సిటీని నిర్మించడానికి ప్లాన్ చేస్తోంది. 4 కీలక నగరాలతో మెగా సిటీని అభివృద్ధి చేయనుంది. “విజయవాడ, మంగళగిరి, అమరావతి, గుంటూరు” నగరాలను విలీనం చేయాలని యోచిస్తోంది. ఇదే జరిగితే.. ఈ నగరాల చుట్టూ ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరగనున్నాయి. ఆర్థిక అవృద్ధికి రియల్ ఎస్టేట్ కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు.. రియల్ ఎస్టేట్ రంగంలో సడలింపులు ఇచ్చే యోచనలో ఉంది. ముఖ్యంగా లేఅవుట్ అనుమతుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. ఈ 4 నగరాలను విలీనం చేస్తే.. ఇప్పటికే ఉన్న మౌళిక వసతులను వినియోగించుకోవచ్చుని ప్రభుత్వం భావిస్తోంది. గుంటూరు, విజయవాడ మధ్య ఇప్పటికే భూముల ధరలు భారీగా పెరిగాయి. ఈ నగరాలతో అమరావతి, మంగళగిరికి అనుసంధానం చేస్తే.. రియల్‌ఎస్టేట్ రంగం మరింత పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మెగా సిటీకి అడుగులు పడితే.. ఇప్పుడు మంజూరు అయిన ప్రాజెక్టులతో మెట్రో నగరంగా



అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇక్కడ ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. దీంతో పరిశ్రమలకు సులువుగా కేటాయించే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతి అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు.. ఫైనల్ ఎలైన్‌మెంట్, డీపీఆర్, భూసేకరణపై ఫోకస్ పెట్టారు. ఇదే సంవత్సరంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. 2018 లోనే ఈ ప్రాజెక్టు కోసం అడుగులు పడినా.. 2019లో ప్రభుత్వం మారడంతో ఆగిపోయింది.

2024లో చంద్రబాబు సీఎం అయ్యాక.. మళ్లీ ఈ ప్రాజెక్టుకు ఊపిరి పోశారు. కేంద్రం నుంచి అవుటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు ఆమోదం లభించేలా చేశారు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు రంగంలోకి దిగారు. భూసేకరణ కోసం అధికారులను నామినేట్ చేయాలని కోరుతూ.. ఇటీవల ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు లేఖలు రాశారు. మెగా సిటీకి అడుగులు పడితే.. ఈ రింగ్ రోడ్డు చుట్టూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి ప్రాంతంలోని 22 మండలాలు, 87 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ నిర్మాణం కానుందని తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల్లో భూములకు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉన్న మైలవరం, గన్నవరం, నూజివీడు, గుడివాడ, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, పెడన, మచిలీపట్నం, దెందులూరు నియోజకవర్గాల్లోని భూముల ధరలు పెరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

## ఆ ఇద్దరినీ అరెస్టు చేయాల్సిందే..

-మొదటిపేజీ తరువాయి

వినిపిస్తున్నాయి. వైసీపీ సోషల్ మీడియా ఇన్ చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి లాంటి వారిపై చర్యలు లేవని విమర్శలు వస్తున్నాయి.

తనతో పాటు తన తల్లి విజయమ్మ, సోదరి సునీతలపై సోషల్ మీడియాలో కించపరిచే పోస్టులు పెట్టించింది కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి అని పోలీసులు ఇప్పటికే నిర్ధారణకు వచ్చారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. అయినప్పటికీ ఆయనను ఇంకా ఎందుకు విచారించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ సోషల్ సైకో వర్రా రవీందర్ రెడ్డి కేసులో అవినాశ్ రెడ్డిని విచారించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూలకారణమని... ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.

ఈ అనుచిత పోస్టులకు కారణమైన సజ్జల భార్గవ్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇప్పటికే వైఎస్ షర్మిల స్వాగతించారు. గతంలో తమపై పోస్టులు పెట్టిన వారందరినీ శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం చిన్న చేపల్ని పట్టుకుని పెద్ద చేపల్ని వదిలేస్తుందన్న భావనలో షర్మిల ఉన్నారు. అందుకే వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు సజ్జల భార్గవ్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఆమె ఇవాళ డిమాండ్ చేశారు.

అసభ్యకర పోస్టుల వెనుక ఎంత పెద్ద తలకాయలు ఉన్నా పోలీసులు వదిలిపెట్టవద్దని షర్మిల అన్నారు. పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేసిన పోలీసులు... వారి వెనకున్న వారిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. తెర వెనకున్న వారిని వదిలేస్తే న్యాయం జరగదని చెప్పారు. వివేకా హత్య కేసులో సునీతకు తాను అండగా ఉంటానని... అసలు దోషులు ఎవరో కనిపెట్టి శిక్షించాలని అన్నారు.

## లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

**అమరావతి :** రాష్ట్రాభివృద్ధికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో రూ. 85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇవే కాదు.. మరికొన్ని ముఖ్యమైన నిర్ణయాలను కూడా మంత్రివర్గ సమావేశాంలో ఆమోదించారు.

**ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు..**

రాష్ట్రంలో 85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం.

నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.

లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.

లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఏం చేయాలనేదానిపై చర్చ.

పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం.

దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.

కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం.

ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం.

స్వయంగా ఈగల్ పేరును సూచించిన సీఎం చంద్రబాబు.

కాంట్రాక్టర్లకు మొబలైజేషన్ అడ్వాన్స్‌లు పునరుద్ధరించాలని నిర్ణయం.

ఏపీ టవర్ కార్పొరేషన్‌ను ఫైబర్ గ్రిడ్‌లో విలీనం చేయాలని నిర్ణయం.

అమరావతి సాంకేతిక కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం.

కొత్తగా టెండర్లు పిలిచి అమరావతి నిర్మాణ పనులు కొంసాగించేలా సాంకేతిక కమిటీ ప్రతిపాదనలు.

స్పోర్ట్స్ పాలసీ, పర్యాటక పాలసీలకు మంత్రివర్గం ఆమోదం.

మంత్రివర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలు సూచనలు చేశారు.

లోకల్‌గా వున్న సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహకాలను పవన్ ప్రస్తావించారు. కల్చరల్ హెరిటేజ్ టెక్స్‌టైల్ టూరిజంతో పాటు సేఫ్టీ పాలసీపైన కూడా కేబినేట్‌లో సూచనలు ఇచ్చారు.

# చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హామీలు అమలు చేయలేకనే చంద్రబాబు బడ్జెట్‌ను ఆలస్యం చేశారని విమర్శించారు. బడ్జెట్‌ను ప్రవేశపెడితే రాష్ట్రానికి ఉన్న అప్పులను చూపించవలసి ఉంటుందన్నారు. అప్పుల విషయంలో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనకు ఎల్లో మీడియా తోడైందని మండిపడ్డారు. కాగ్ రిపోర్ట్‌పై కూడా చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారన్నారు. చంద్రబాబును బొంకుల బాబు అని ఎందుకు అనకూడదని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు దిగిపోయే నాటికే పరిమితికి మించి అప్పులు చేశారని, ఆరోగ్యశ్రీ సహా వివిధ బకాయిలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో 19 శాతం అప్పులు పెరిగితే, తమ హయాంలో 15 శాతం మాత్రమే పెరిగాయన్నారు.

వైసీపీ అధికంగా అప్పులు చేసిందని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఇందులో రెండేళ్లు కరోనా కాలం ఉందని గుర్తు చేశారు. చంద్రబాబు ఏం చెప్పినా వక్రీకరనే ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని తాము రూ.25 లక్షలకు పెంచామన్నారు. తమ హయాంలో చేసిన పనులను కూడా చంద్రబాబు టీడీపీ హయాంలో చేసినట్లుగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ కింద తాము ఖర్చు చేసిన రూ.3,762 కోట్లను తమ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద ఖర్చు చేసినట్లు చూపించుకున్నారని ఆరోపించారు.

తల్లిదండ్రులకు కనీసం రెండు పూటలు భోజనం పెట్టాడా? అన్న జగన్

మా కుటుంబంలో విభేదాలు ఉన్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా... తల్లి, చెల్లి పేరుతో రాజకీయం ఎందుకు చేస్తున్నారు? అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తన సోదరి షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా? అని ప్రశ్నించారు. ఐటీడీపీ పేరుతో తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై, తన తల్లిపై, తన చెల్లిపై అసభ్య పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబూ... నీ తల్లిదండ్రులెవరో ప్రజలకు చూపించావా?

చంద్రబాబు ఎప్పుడైనా తన తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మానవతా విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రాజకీయంగా ఎదిగిన తర్వాత ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారా? కనీసం వారికి రెండు పూటలు భోజనం పెట్టి వారిని సంతోషంగా ఇంటికి పంపించారా? వారు చనిపోతే కనీసం తలకొరివి పెట్టాడా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఏమైనా చేస్తాడని, ఏ గడ్డి అయినా తింటాడని, ఏ అబద్ధమైనా ఆడుతాడని, ఏ మోసమైనా చేస్తాడని ధ్వజమెత్తారు.

చంద్రబాబు మరో పదేళ్లు సీఎంగా ఉంటారన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... ఎవరు సీఎంగా ఉంటారనే విషయం వారు చేసే మంచి పనుల మీద ఆధారపడి ఉంటుందన్నారు. పనులు చేసినవారిని ప్రజలు ఆశీర్వదిస్తారని అభిప్రాయపడ్డారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

# ప్రకాశం



## సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

### ప్రపంచ యవనికపై అన్ని రంగాలలో

# మన జిల్లా బిడ్డలు ప్రకాశించాలి

- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా
- బాలల బంగారు భవిత మనందరి బాధ్యత
- సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్
- విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో
- ఎన్నో విజయాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి

4





### వాలంటీర్లను మోసం చేసింది జగనే

లేని బిడ్డకు పేరు ఎలా పెడతారు?

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 20)

వాలంటీర్లను రెన్యూవల్ చేయకుండా మోసం చేసింది జగనే.. ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్లు ఎవరూ పనిచేయట్లేదని, 2023 ఆగస్టు నుంచి వాలంటీర్ల వ్యవస్థ ఉనికిలో లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వార్డు, గ్రామ సచివాలయాలు వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ అనేది ఉంటే కొనసాగించే వాళ్ళం, లేని వ్యవస్థను ఎలా కొనసాగిస్తాం. పిల్లాడికి పేరు పెట్ట లేదు అంటే..లేని పిల్లాడికి పేరు ఎలా పెట్టాలి అన్నట్లుయింది వాలంటీర్ వ్యవస్థ తీరు. వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం జీవోలు ఇవ్వలేదు. వాలంటీర్ల సర్వీసులను గత ప్రభుత్వం రెన్యూవల్ చేయలేదు. ఎన్నికల ముందు వాలంటీర్లతో ఫేక్ రాజీనామాలు చేయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు, 2023 ఆగస్టు వరకే కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. 2023 సెప్టెంబర్ లో వాలంటీర్లను కొనసాగిస్తూ జీవో ఇవ్వలేదు.గత ప్రభుత్వం జీవో ఇచ్చి ఉంటే కొనసాగించి వేతనాలు పెంచేవాళ్లం. జీవోలు లేనందున ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ లేదు. వాలంటీర్లను కొనసాగించాలని, పరిశీలించాలని సీఎం సూచించారు. మే నెల వరకు మేము వాలంటీర్లకు వేతనాలు చెల్లించాం.వాలంటీర్ల వ్యవస్థపై మాకు విశ్వాసం ఉంది, వాలంటీర్లు ఉంటే మేము కొనసాగించేవాళ్లమని మంత్రి అన్నారు.

### కమర్షియల్ టాక్స్ ఆఫీసులో

# అవినీతి తిమింగలం







### రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)

ఒంగోలు కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఫిర్యాది నుండి రూ. 1.50 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుపడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఇన్స్పెక్టర్ శేషు మీడియాతో మాట్లాడుతూ ఒంగోలు కమర్షియల్ టాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కెఎస్ శ్రీనివాస ప్రసాద్ చిడిపోతు శ్రీధర్‌కు సంబంధించిన శ్రీ వెంకటేశ్వర ఆక్వా ట్రేడర్స్, మరో రెండు ఫారమ్‌లకు సంబంధించి రూ.ఆరు లక్షలు టాక్స్ కట్టాలని నోటీసులు అందించారన్నారు. దీనికి సంబంధించి తనను కలవాలని తెలిపారు అన్నారు. దీంతో శ్రీధర్ అకౌంటెంట్ శ్రీనివాసరావులు శ్రీనివాస ప్రసాద్‌ను కలిశారన్నారు. దీంతో శ్రీనివాస ప్రసాద్ ఇటువంటి పన్నులు చెల్లించకుండా ఉండేందుకుగాను రెండు లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు అన్నారు. చివరకు రూ.1,50,000 కు ఒప్పందం కుదుర్చుకున్నారు అన్నారు. ఈ విషయమై శ్రీధర్ ఏసీబీ ని ఆశ్రయించారన్నారు. బుధవారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు శ్రీనివాసప్రసాద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారన్నారు. గురువారం నెల్లూరు కోర్టులో శ్రీనివాస ప్రసాద్ ను హాజరు స్తామని తెలిపారు. వాళ్లతో పాటు ఎస్ఐలు బిఎన్ ప్రసాద్, షేక్ మస్తాన్, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

### వైసీపీ హయాంలో

# రాష్ట్ర ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం

గత ప్రభుత్వంలో ఏడెనిమిది వేల మెగా వాట్ల సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత

విద్యుత్ కొనుగోళ్లు పేరుతో అనుయాయులకు వేల కోట్లు దోచి పెట్టారు

గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే

వ్యవసాయ రంగానికి పగటిపూట 9 గంటల నిరంతరాయ విద్యుత్ అందించడమే లక్ష్యం

సీఎం చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో విద్యుత్ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు

శాసన మండలిలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 20)

2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని, అనంతరం అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం విధ్వంసకర నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని వేల కోట్ల రూపాయిల నష్టాల్లోకి నెట్టేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసన మండలిలో బుధవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వైసీపీ ప్రభుత్వం, ట్రూ అప్ చార్జీలను వేసి ఈఆర్సీకి పంపి, రెండు సంవత్సరాలు అలాగే ఉంచేశారని పేర్కొన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలతో ఏడెనిమిది వేల మెగావాట్ యూనిట్ల సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపి వేశారని వెల్లడించారు. రాష్ట్రంలో ఈ విధంగా విద్యుత్ ఉత్పత్తిని నిలిపి చేయడమే కాకుండా, మరోపక్క పవర్ పర్చేజ్‌ల పేరుతో వైసీపీ ప్రభుత్వ పెద్దల అనుయాయులకు వేల కోట్ల రూపాయిలు దోచి పెట్టారని మంత్రి మండిపడ్డారు. విద్యుత్ రంగం విపత్కర పరిస్థితుల్లో ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో విద్యుత్ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. (తరువాయి 4లో...)

# ప్రపంచ యవనికపై అన్ని రంగాలలో మన జిల్లా బిడ్డలు ప్రకాశించాలి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)

చైల్డ్ రైట్స్ కన్వెన్షన్ సెలబ్రేషన్స్, బంగారు బాల్యం బాలోత్సవాలు ముగింపు వేడుకలను పురస్కరించుకుని ఒంగోలులోని ఓల్డ్ గుంటూరు రోడ్డులో గల రవి ప్రియా మాల్ వద్ద నుండి పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీ ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రపంచ యవనికపై అన్ని రంగాలలో మన జిల్లా బిడ్డలు ప్రకాశించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆకాంక్షించారు. ఈ దిశగా ఆరోగ్య, సురక్షిత, సంతోషకరం, సాధికారతతో కూడిన బాల్యాన్ని మన జిల్లాలోని బాలలందరికీ ఇవ్వాలన్న లక్ష్యంతోనే "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించిన బంగారు బాలోత్సవాలు ముగింపు సందర్భంగా పి.వి.ఆర్. బాలుర హైస్కూల్లో బుధవారం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఆడబిడ్డ కనీసం డిగ్రీ చదవాలని, జీవితంలో అత్యున్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ దిశగా అంగన్వాడీలు, పాఠశాలల్లో పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించి మెరుగైన విద్య, భోజనం అందించడంపై దృష్టి సారించామన్నారు. బాలలపై నేరాలు జరగకుండా, వారు బాలకార్మికులుగా మారకుండా చూడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తమలోని ప్రతిభను చాటుకునే అవకాశాన్ని ప్రతి బిడ్డకూ కల్పించాలన్నారు. ఈ క్రమంలో పేదరికం అడ్డురాకుండా బంగారు బాల్యం కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన ప్రకాశం జిల్లా పిల్లలు తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలన్నదే తన కల అని కలెక్టర్ తెలిపారు. బాల్యం తీపిగుర్తుగా ఉండాలితప్ప గతాన్ని జ్ఞాపకం చేసుకుంటే ఏ బిడ్డా నిరుత్సాహపడే పరిస్థితి రాకూడదని అన్నారు. ఈ దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని, తల్లిదండ్రులు, సమాజంలోని అన్ని వర్గాలు ఇందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వారంపాటు నిర్వహించిన ఉత్సవాలతోనే ఈ కార్యక్రమం ముగిసిపోలేదని, నిరంతరం ఇదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం పనిచేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. బాల్య వివాహరహిత, బాల కార్మికరహిత, ఆరోగ్యకర, అక్షర చైతన్యవంతమైన ప్రకాశం జిల్లా ఆవిష్కృతమే లక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పరిస్థితిని నిరంతరం గమనించి అవసరమైన చర్యలు తీసుకోవడానికి వివిధ శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నెలా ఈ కమిటీలు సమావేశమవుతాయన్నారు. బాలకార్మిక, బాల్య వివాహాల బారినపడే వారికి బంగారు బాల్యం మాత్రమే కాకుండా బంగారు భవిష్యత్తు కూడా ఉండేలా ఆయా పిల్లలపై ప్రత్యేక దృష్టిపెట్టి వ్యక్తిగత ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ ప్రయత్నంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కమ్యూనిటీ లీడర్లను కూడా భాగస్వాములను చేసి సమన్వయంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. బాలోత్సవాలలో భాగంగా వివిధ స్థాయిలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ఈ బాలోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ బంగారు బాల్యంకు తల్లిదండ్రుల ప్రేమ, ఉపాధ్యాయుల శ్రద్ధ, మంచి స్నేహితుల సాంగత్యం, పోలీస్‌శాఖ వంటి రక్షణ వ్యవస్థలు ముఖ్యమన్నారు. పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలన్నారు. చదువుల్లో క్రమశిక్షణ ఎంత అవసరమని క్రమశిక్షణ లేకపోతే బంగారు భవిష్యత్తుకు బాటలు ఉండవని, విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్లు అవసరం మేరకే వినియోగించాలని, ఫోన్లో అనవసరమైన, తెలియని వాటి జోలికి వెళ్ళరాదన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. నకిలీ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ లు, మోసపూరిత లింకులు, ఓటీపీలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, బెదిరింపులు, లాటరీ, కూపన్స్ పేరిట జరిగే వివిధ రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించి వాటి నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియపరిచారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థినులకు "గుడ్ టచ్", "బ్యాడ్ టచ్", అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం మరియు స్వీయ రక్షణ, ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, చీటింగ్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ లపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయాణాల్లో పాటించాల్సిన మెళకువలను తెలియజేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రమ శిక్షణతో చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం మండల, డివిజన్, జిల్లా స్థాయిలో బంగారు బాల్యం బాలోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, లోగో, స్లొగన్స్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, డిఆర్డిఏ, మెప్మా పిడీలు వసుంధర, రవి కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఈడి వేంకటేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ రమణా రెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్సైలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

కరస్పాండెంట్ కె వి వర్గీస్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు సెయింట్ జోసెఫ్ స్కూలు విద్యార్థులు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించి బుధవారం ముగింపులో భాగంగా ముఖ్య అతిథులు గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి సుచరితారెడ్డి వారి కుమారుడు కోటిరెడ్డి సుదేష్ రెడ్డి చేతుల మీదుగా సెయింట్ జోసెఫ్ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ కరస్పాండెంట్ కె వి వర్గీస్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలలో తమ స్కూల్ విద్యార్థులు పోటీల్లో గెలుపొంది బహుమతులు పొందటం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వర్గీస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డిని కలిసిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)

వైసీపీ రాజంపేట పార్లమెంట్ సభ్యులు, తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసిపి అధ్యక్షుడు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నెల్లూరు పర్యటనకు విచ్చేసిన సందర్భంగా వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని కలసి అభినందించారు.

## వైసీపీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైసీపీ విస్తృత సమావేశానికి హాజరయ్యారు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరీగ మురళీధర్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యేలు మానుగంటి మహేందర్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, పి అనిల్ కుమార్ యాదవ్, కిల్లివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయ్‌కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)

నెల్లూరు జిల్లాలో రాపూరు మండలంలో రాపూరు గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి చెంచయ్యను లైంగిక వేధింపుల అభియోగాలతో సస్పెండ్ చేశారు జిల్లా కలెక్టర్ ఆనంద్. ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పంచాయతీ కార్యదర్శులు మస్తానయ్య రాజశేఖర్‌లను నిధులు దుర్వినియోగం అభియోగాలపై సస్పెండ్ చేశారు జిల్లా కలెక్టర్ ఆనంద్.

## సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 20)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అమరావతిలో కలిశారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. గతంలో మీరు ట్రిపుల్ ఐటి కాలేజీకి శంఖుస్థాపన చేశారని, ఆ తర్వాత దాని గురించి పట్టించుకున్న పాపానపోలేదని, ఇప్పుడు కనిగిరిలో ట్రిపుల్ ఐటి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబును కోరారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వైద్యులు లేక పేదలు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని, అన్ని విభాగాలకు డాక్టర్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఉగ్ర సిఎంను కోరారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కంగారు మదర్ కేర్ (కెఎంసి) విధానం గురించి సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఉగ్ర వివరించారు. కెఎంసి విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌ను మొట్టమొదటగా కనిగిరి కేటాయించిన సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ ప్రకాశం లో పూర్తిగా వెనుకబడ్డ కనిగిరి నియోజకవర్గంలో వలసల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిఎం చంద్రబాబును కోరినట్లు ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు.

## వైసీపీ హయాంలో రాష్ట్ర ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం

**కోర్టులనూ తప్పుదోవ పట్టించే విధంగా....** పవర్ పర్చేజ్‌ల పేరుతో ప్రజల నెత్తిన భారం వేసిన వైసీపీ ప్రభుత్వం... కోర్టులను కూడా తప్పుదోవ పట్టించే విధంగా చర్యలు చేపట్టిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. బీపీఎల్ ఎందుకు అమలు చేయాలేదని కోర్టు ప్రశ్నించినా, కోర్టు వ్యాఖ్యలను గౌరవిస్తున్నట్లు నటిస్తూనే, లైన్లను బిజీ పెట్టి ఉత్పత్తి అయ్యే పవర్ ని కూడా తీసుకోకుండా విద్యుత్ రంగానికి నష్టాన్ని చేశారని మంత్రి వెల్లడించారు. ఇటువంటి వైసీపీ ప్రభుత్వ చర్యలతో... పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలంటేనే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటీపీఎస్, క్రుష్ణపట్నం, పోలవరం వంటి వాటి ద్వారా ఎంతో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నా... గత వైసీపీ ప్రభుత్వంలోని సీఎం చర్యలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుర్తు చేశారు. గత సీఎం అనాలోచిన నిర్ణయాలతోనే ప్రజలపై సుమారు రూ.20 వేల కోట్లకుపైగా విద్యుత్ భారం పడిందని వాపోయారు.

**24 గంటలూ నాణ్యమైన విద్యుత్....**

రాబోయే రోజుల్లో ప్రజలపై భారం పడకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. ఫీడర్ లెవల్లో నష్టాలు రాకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్య పథకం ద్వారా ప్రజలకు 24 గంటలు, వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. డిస్కంలలో మరింత మెరుగైన పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తిని చేయిస్తామని చెప్పారు. అదే విధంగా ఏపీ జెన్ కో ద్వారా... రెండు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులతో 2,300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పెరిగే విద్యుత్ వినియోగానికి అనుగుణంగా... పీఎస్పీలు, సోలార్, విండ్, హైడ్రల్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

**రూ.15 వేల కోట్లతో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ట్రాన్స్ మిషన్ లైన్లు...**

అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడానికి రూ.15 వేల కోట్లతో 71 సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ట్రాన్స్ మిషన్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. విద్యుత్ వినియోగం పెరిగినా ఇబ్బందులు లేకుండా ఇటువంటి ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదే విధంగా కొత్తగా పెట్టుబడులు పేట్టే వారిని ఆహ్వానిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకునే అందరినీ ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ నెల 14నుంచి 20తేదీ వరకు జరిగిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సుమారు 90 బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక సేవలో ముందుండే మన గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి.సుచరితా రెడ్డి, వారి కుమారులు కోటిరెడ్డి సుదేశ్ రెడ్డి , ఉలవపాడు ఎంఈవో కె.శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు. పిల్లలను ఉద్దేశించి సుచరితా రెడ్డి మాట్లాడుతూ చదువు అనేది జీవిత గమనాన్నే మార్చివేయగల మహా శక్తి గల ఆయుధమని అలాంటి చదువును నిర్లక్ష్యం చెయ్యకుండా ఉపయోగించుకుంటే సమాజంలో మిమ్మల్ని తల ఎత్తుకొని తిరిగేలా చేస్తుందని,ఆమె జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు పిల్లలకు ఉదాహరణగా చెప్పి మంచి సందేశాన్ని అందించారు. అలాగే శ్రీ సుదేశ్ చంద్రా రెడ్డి , ఎంఈవో శివ నాగేశ్వరరావు కూడా పిల్లకు మంచి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మొత్తం 80 బహుమతులు అందజేశారు.ఈ బహుమతులన్నీ స్వర్గీయ .కోటిరెడ్డి జయచంద్రా రెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మ పత్ని కోటిరెడ్డి సుచరితా రెడ్డి ,వారి కుమారులు సుదేశ్ చంద్రా రెడ్డి స్వయంగా వారి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. చివరిగా గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ వారం రోజుల పాటు జరిగిన ఈ గ్రంథాలయ వారోత్సవాలకు ఎక్కువ మంది విద్యార్థులను పంపి సహకరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం , శ్రీ సాయి ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలుపుతూ,ఈ కార్యక్రమంలో అందరికీ బహుమతులు అందించి పిల్లల ప్రేమకు పాత్రులైన సుచరితా రెడ్డికి ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వారం రోజులుగా జరిగిన ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎక్కువ మంది విద్యార్థులను గ్రంథాలయం వైపు అడుగులు వేపించిన మీడియా మిత్రులకు పేరు, పేరునా గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.






# పుస్తక పఠనంతో విజ్ఞానం

# జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)

పుస్తక పఠనం వికాసాన్ని, విజ్ఞానాన్ని అందిస్తుందని, చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైనా పునాది వేసుకోవచ్చుని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక పఠనంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచే పుస్తకాలు చదివే అలావాటు వల్ల లక్ష్యాన్ని నిర్ధారించుకొనే స్పృహ ఏర్పడుతుందని తద్వారా లక్ష్యాన్ని చేరుకునే పట్టుదల వస్తుందని స్పష్టం చేశారు. చినిగిన చొక్కానైనా తొడుక్కో గాని మంచి పుస్తకాన్ని కొనుక్కో అని ఆనాడు కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పడం జరిగిందని, పుస్తకానికి అంత విలువ ఉందన్నారు. ఆనాటి పుస్తక పఠనం మధుర స్మృతులను జాయింట్ కలెక్టర్ పిల్లలకు వివరిస్తూ, పుస్తకాలను చదవడం మూలంగానే నేడు ఈస్థాయికి చేరుకోగలిగానని పుస్తకాలు చదివినవారు జ్ఞానంతో పాటు అన్నీ రంగాల్లో మెరుగైన ప్రతిభను కనపరుస్తున్నారన్నారు. ఎంత చదివామన్నది కాదు, ఎంత అర్ధం చేసుకున్నాం అనేది ముఖ్యమన్నారు. అర్ధం లేని చదువు వ్యర్ధం అని, విషయాన్ని అర్ధం చేసుకుంటూ, ఆకళింపు చేసుకుంటూ చదువుకున్నప్పుడే చదువుకున్నదానికి సార్ధకత కలుగుతుందన్నారు.

పుస్తకాలు చదవడం అనేది సాహిత్య పరిచయానికో, కాలక్షేపానికో కాదని పుస్తక పఠనం వల్ల మానసిక పరిధి విస్తరిస్తుందన్నారు. టీనేజిలోనే తప్పనిసరిగా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. మంచి పుస్తకాలు చదవడం మూలంగా మన జీవితంపై మంచి ప్రభావాన్ని తీసుకొస్తుందన్నారు. విశిష్ట వ్యక్తుల జీవిత చరిత్రలకు చెందిన బయోగ్రఫీలను చదవాలని సూచించారు. విద్య ఒక్కటే సమాజాభివృద్ధికి పెద్ద ఆయుధమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ బాగా చదవి విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతిఒక్కరిలో చదవాలనే కోరిక ఉండాలేగానీ సమయం తప్పకుండా దొరుకుతుందన్నారు. పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ఇతర పిల్లలతో పోల్చవద్దని, వారిని స్వేచ్ఛగా చదువుకోవడానికి, పెరగడానికి, జీవించడానికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన వక్తృత్వ తదితర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ బహుమతులను అందజేశారు. తొలుత జాయింట్ కలెక్టర్ గ్రంధాలయంలోని అన్నీ విభాగాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పుస్తక పఠనం చేస్తున్న వారితో జాయింట్ కలెక్టర్ ముచ్చటించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పాఠకులు, జాయింట్ కలెక్టర్ దృష్టి కి తీసుకురావడం జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, విద్యార్దులు, ప్రజలు గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బధిరులను చులకనగా చూడకూడదు

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే శ్యాం బాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)

బధిరులకు సైతం సమాన అవకాశాలు కల్పించడం ద్వారా , మెరుగైన వైద్య సహాయం అందించడం ద్వారా వారిని సమాజంలో ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే .శ్యాం బాబు అన్నారు. బుధవారం ప్రభుత్వ బదిరుల పాఠశాలలో ప్రారంభించిన న్యాయ సేవలు శిబిరంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మూగ,చెవిటి వారిని సమాజం చులకనగా చూడ కూడదని వారికి తగిన విధంగా వైద్య సహాయం అందించడం, ఆత్మస్థైర్యం కల్పించడం వలన క్రమేపి వారి యొక్క పరిస్థితుల్లో మెరుగుదల కనిపించి వారు సాధారణ పౌరులుగా మారటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఉచితంగా న్యాయ సహాయం అవసరమైన వారు ఎవరైనా ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించటం వలన అర్హులైన వారు ఉచిత న్యాయ సాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల శాఖ అడిషనల్ డైరెక్టర్ అర్చన, ప్రభుత్వ బదిరుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

### ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 20)

విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలనీ, జాగ్రతలు కలిగి ఉండాలని పుల్లలచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై బుదవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో వచ్చే లోన్‌యాప్‌ల జోలికి పోవద్దని సూచించారు. నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. సెల్‌ఫోన్ ద్వారా ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జరిమానాలు విధించడంతో పాటు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్నిపత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మైనర్ బాలలు మోటార్ వెహికిల్ నడపరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలు 10 రెట్లు మూల్యం చెల్లించుకోక తప్పదు

### మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)

వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నేతలు ఆనందం పొందుతున్నారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. బుధవారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ నివాసం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో జిల్లా వైసీపీ ఇన్చార్జిగా మిథున్ రెడ్డిని నియమించడం అన్నారు. మరో నాలుగేళ్ల రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు తెలుగుదేశం పార్టీ నేతలు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు.

## ప్రభుత్వమే డ్రైనేజీ, పుట్‌పాత్‌లు నిర్మించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం రమేష్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 20)

పొదిలి నగర పంచాయితీలో డ్రేనేజీ భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే డ్రైనేజీ,పుట్‌పాత్‌లను నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం పొదిలి నగర పంచాయితీలో తొలగించిన మురుగునీటి ఆక్రమణల స్థానంలో డ్రైనేజి,పుట్ పాత్ ల సమస్యపై సిపియం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.ఈ ధర్నాకు పి.బాలనర్సయ్య అధ్యక్షత వహించారు. ధర్నాలో రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీగా మారిన 4సంవత్సరాలు పూర్తయినా నేటికి కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.పొదిలిలోని ప్రధాన వీధులన్ని చిన్నపాటి వర్షానికి డ్రైనేజీ లేక చెరువులను తలపింపజేస్తున్నాయి.పెరుగుతున్న అవసరాలు కనుగుణంగా డ్రేనేజీని ఆధునీకరించాల్సిన అధికారులు కాలువలపై ఆక్రమణలు తొలగించి పునర్నిర్మాణం చేయకపోవడంతో వ్యాపారులు,వీధి వ్యాపారులు ఉపాధి దెబ్బతింటుందన్నారు. ప్రజలకు మౌళిక వసతులు కల్పించాల్సిన బాధ్యత నుండి తప్పుకుంటూ టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని అమలు చేస్తూ డ్రైనేజీని మీరే నిర్మించుకోవాలని భారం ప్రజలపై మోపటం దుర్మార్గమన్నారు. కాలువలు లేక మురుగునీరు రోడ్లపైకి చేరి దుర్గంధం వెదజల్లడంతోపాటు రోడ్ మార్జిన్ బురదతో పాదాచారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వమే డ్రేనేజీ,పుట్ పాత్ లను నిర్మించాలని డిమాండ్ చేశారు.వీధి వ్యాపారులందరికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఉపాధి భద్రతకు ప్రత్యామ్నాయాన్ని చూపించాలన్నారు.జిల్లా భౌగోళిక కేంద్రమైన పొదిలిలో మార్కాపురం అడ్డరోడ్డు నుండి కాటూరివారిపాలెం వరకు రోడ్ మధ్యలో డివైడర్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. విద్యుత్ స్థంబాలు రోడ్ మార్జిన్‌కి మార్చి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలన్నారు. పొదిలి పెద్ద బస్టాండ్,చిన్న బస్టాండ్,కొత్తూరు సెంటరులో సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలన్నారు.పెద్దబస్టాండ్‌లో బస్ షెల్టర్‌ను ఏర్పాటుచేయాలన్నారు.పై సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం అధికారులు తగిన చర్యలు తీసుకోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ పి.శ్రీనివాసులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం పొదిలి మండలం నాయకులు పి.చార్లెస్, జి.నరసింహారావు, యన్.వెంకటేశ్వర్‌రెడ్డి, యం.సుబ్బారావులు పాల్గొన్నారు.

## అన్నపల్లి ఉత్తరక్రియలకు హాజరైన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)

కోవూరు పట్టణానికి చెందిన అన్నపల్లి అశోక్ రెడ్డి, ఇటీవల కాలంచేసిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో కోవూరు పట్టణంలో బుధవారం (20-11-2024) జరిగిన ఆమె ఉత్తరక్రియలకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్న పల్లి అశోక్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఉత్తరక్రియలకు హాజరైన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైసీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సీహెచ్ హరిబాబుయాదవ్, ఏసునాయుడు, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, మొయినుద్దీన్, బెల్లంకొండ వెంకయ్య, గుంటక వంశీ, శ్రీఆదిత్య, నాని, తదితరులు ఉన్నారు.

## భూములు గరిష్ట పరిమితి పది ఎకరాలకు పెంచాలి

### అసెంబ్లీలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విన్నపం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 20)

అత్యంత వెనుకబడిన మార్కాపురం తదితర ప్రాంతాల్లో ఈబీసీ సర్టిఫికెట్ల జారీ విషయంలో రైతుల భూముల గరిష్ట పరిమితి పది ఎకరాలకు పెంచాలని అసెంబ్లీలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి విన్నవించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏపీ అసెంబ్లీలో రైతుల పిల్లల అంశంపై ప్రభుత్వానికి విలువైన సూచన చేశారు. ఏపీ అసెంబ్లీలో మార్కాపురం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మార్కాపురం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అదేవిధంగా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో రైతుల పిల్లలకు రెవెన్యూ విభాగం జారీ చేసే ఈబీసీ సర్టిఫికెట్లలో ఆంధ్రప్రదేశ్ అంతట ఐదు ఎకరాలకు పరిమితి చేయడంతో వెనుకబడిన ప్రాంతాల రైతుల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్కాపురం ప్రాంతంలో రైతులకు ప్రతి ఎకరాకు సంవత్సరానికి 10000 మాత్రమే ఆదాయం వస్తుందని, అదే కృష్ణా డెల్టా, గోదావరి జిల్లాలలో ప్రతి ఎకరాకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని అన్ని ప్రాంతాలకు ఒకే నిబంధనతో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆలోచన చేసి ఈ బీసీ సర్టిఫికెట్ల జారీలో రైతుల గరిష్ట పరిమితి రాష్టంలో వెనుకబడిన ప్రాంతాల్లో పది ఎకరాలకు పెంచాలని ప్రభుత్వానికి విలువైన సూచన చేశారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని ఇది అమలుపరిచినట్లితే రాష్ట్రంలోనే వెనకబడిన ప్రాంతాల విద్యార్థులకు లబ్ధి చేగురుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇది పరిశీలించాలని విన్నవించారు.

## సువాసిని పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘరావురావు సతీమణి

### శిద్దా లక్ష్మి పద్మావతి





(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, నవంబర్ 20)

దర్శనాపురి వాసవి వనితా క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన సువాసిని పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘరావు రావు, సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి పాల్గొన్నారు. దర్శి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో



వాసవి వనితా క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన సువాసిని పూజా కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి పద్మావతి ఈ పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బాల పూజ, కన్య పూజ, సువాసిని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 135 మంది సువాసునులకు సువాసిని పూజ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తే మంచిది

ఏవో వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, నవంబర్ 20)

మండలంలోని జువ్విగుంట, రామాయపాలెం చిమట గ్రామాలలో పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులంతా పొగాకును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని, దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పొగాకు సాగు చేయడం వలన గాలి, నీరు, భూమి కలుషితం అవుతున్నాయని దీనివలన శ్వాసకోశ, క్యాన్సర్, గుండె జబ్బులు వ్యాధులతో పాటు అనేకమంది మత్తుకు బానిసలు అవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అధిక మొత్తంలో పొగాకు పంటను సాగు చేయడం వలన ఈ ప్రభావంతో కూలీల ఖర్చు ఎక్కువ, మారుతున్న మార్కెట్ ధరలకు రైతులు ఇబ్బంది పడతారని, మానవాళికి ఇబ్బంది కలిగించే పొగాకు పంటను రైతులు సాగు తగ్గించుకోవాలని, దీనికి ప్రత్యామ్నాయ అపరాల పంటలైన శనగ, మినుము, బొబ్బర్లు, ఉలవలు వంటి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో చిల్లచెట్లు తొలగింపు



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి , నవంబర్ 20)

మండల కేంద్రమైన మద్దిపూడి ఎస్సీ కాలనీ చర్చి దగ్గర రహదారికి ఇరువైపులా చిల్ల చెట్లను గ్రామపంచాయతీ అధికారులు తొలగిస్తున్నారు. గ్రామ పెద్దలు విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ కదిరి భాస్కర్ స్పందించి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ద్వారా వెంటనే పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చారు,కార్యదర్శి వెంటనే స్పందించి జెసిబి ద్వారా చిల్ల చెట్లు తొలగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కి, గ్రామ సర్పంచ్ భాస్కర్ కి ఎస్సీ కాలనీ నివాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పాలయ్య,జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫారమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ,టిడిపి ఎస్సీ సెల్ విభాగం నాయకులు గురిజాల కాటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది గురిజాల పెద్దయ్య, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

# అన్నదాతల ఆనందమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు**



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, నవంబర్ 20)

అన్నం పెట్టే అన్నదాతలు ఆనందం ఉండాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం లో వేంచేసి ఉన్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి 34వ వార్షిక మహోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఇది రైతుల ప్రభుత్వం. అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలు కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిలబడిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల అకౌంట్ లోకి 20వేలు జమ అయ్యే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసిందన్నారు. పండ్ల తోటలకు 90 శాతం సబ్సిడీ ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దుర్గి లో ఏర్పాటు చేసిన మిర్చి యార్డులో రైతులు పండించిన మిర్చి పంటను కొనుగోలు చేసేవిధంగా కృషి చేస్తామన్నారు. ధర్మవరం మధ్యలోనే ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల పంటపొలాలకు సాగునీరు అందిస్తామని. గోపాల మిత్ర పథకం ద్వారా రైతులకు పశుశాలల నిర్మాణానికి సబ్సిడీ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మం లొ ధర్మవరం టీడీపి, జనసేన నాయకులు లక్ష్మణ, గుండాల వెంకటేశ్వర్లు, పులి హరి తిక్క కొండల్,కోటేశ్వరరావు, సుబ్బారావు, దుర్బాకుల ప్రసాద్, కొండలు,



# చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యాన్ని సాదిద్దాం

**మండల విద్యాశాఖ అధికారులు**

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 20)

ఎర్రగొండపాలెం పట్టణ స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ కస్తూరి బాయ్ గురుకుల పాఠశాలల హెడ్ మాస్టర్స్ రమాదేవి తిరుమలదేవి అధ్యక్షతన జరిగిన బంగారు బాల్యం కార్యక్రమంలో బాగంగా చేయి చేయి కలుపుదాం - బంగారు బాల్యం సాదిద్దాం ముగింపు కార్యక్రమానికి ఎంఈఓ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . అయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశలల్లో ఈ రోజు చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యం సాదిద్దం అనే నినాదంతో విద్యార్థులతో బంగారు బాల్యం ఆకృతి,మానవ హారంతో ప్రతిజ్ఞ చేయించి ముగింపు పలికారని చెప్పారు. కలెక్టర్ ఇచ్చిన ఈ కార్యక్రమ స్ఫూర్తితో బంగారు బాల్యం సాధన కోసం అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. బడి బయట బాలలు లేని సమాజం కోసం అనాథలు అభాగ్యులు పేద పిల్లలకు సేవచేసే దిశగా అడుగులు ముందుకు వేద్దామని కోరారు. ఎంఈఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో జరిగిన సభలు సమావేశాలు ర్యాలీలు వివిధ రకాల పోటీలు చక్కగా నిర్వహించి మండలాన్ని ముందుంచారు అన్నారు. అధికారులకు హెడ్ మాస్టర్ కి ఉపాధ్యాయులకు దన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంఈఓ లు మండలంలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల శిక్షణను పరిశీలించి తగిన సూచనలు చేశారు. అపార్ ఎఫ్ఏ మార్కులు వెంటనే ఆన్లైన్ చేసి మెగా పేరెంట్స్ మీటింగ్ కు సిద్ధపడాలని ఎంఈఓ లు కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్స్ టీచర్లు సార్డ్స్ ఎన్జీవోస్ సిఆర్పిలు పాల్గొన్నారు.





# ఏపీ పిటిడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం రీజియన్ కమిటీ**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)

ఏపీ పిటిడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు డిపో వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమానికి బి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి నడిపారు. ఈ ధర్నాలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శియం.అయ్యపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. జీవో నెంబర్ 70,71 సమూలంగా మార్చాలని ,టికెట్ తీసుకునే బాధ్యత ప్రయాణికులకు ఉండాలి.స్టాఫ్ వర్క ర్స్ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.. శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని కేటగిరీల్లో ప్రమోషన్స్ ఇవ్వాలి, తద్వారా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి ,కారుణ్య నియామకాలు చేపట్టాలి, ఉద్యోగుల వారసులకు ఉద్యోగం ఇవ్వాలి, కొత్త బస్సులు కొనాలి,కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలి అని శ్రీనివాసరావు తెలిపారు .సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్యారేజ్ కార్మికులకు పని చేసే వాతావరణం కల్పించాలి, సకాలంలో నాణ్యమైన స్పేర్స్ టూల్స్ తెప్పించాలి ,12వ పిఆర్సి అమలు చేయాలి, అంతవరకు ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలి , బకాయిపడిన 3 లీవ్ ఎన్క్యాష్మెంట్లను విడుదల చేయాలి, పెండింగ్ ఉన్న డిఎలను విడుదల చేయాలి , కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు వెంటనే చెల్లించాలి, వాళ్ళను రెగ్యులర్ చేయాలి, కొత్త బస్సులు కొనాలి, ఉద్యోగులకు తొలగించిన గ్రేడ్ సేవలను గ్రేడు పేలను పునరుద్ధరించాలి, హెడ్ ఆఫీస్‌లో ఫైళ్ళను సత్వరమేపరిష్కరించాలి. ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్మికులకు కాలాన్ డ్రైవర్లకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి ,థర్డ్ పార్టీ కాంటాక్ట్ విధానం రద్దుచేసి ఆర్టీసీ సంస్థ ద్వారా నేరుగా వేత్తనాలు చెల్లించాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లడి సుబ్బారావు జగన్, హరిబాబు, డీకే రావు తదితరులు పాల్గొన్నారు.







# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**న్యాయ సేవాధికార సంస్థ**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 20)

రాజ్యాంగంలో పొందు పర్చబడిన బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ సూచించారు. కనిగిరి పురపాలక సంఘం 4 వ సచివాలయం పరిధిలోని స్థానిక ప్రాథమికొన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె భరత్ చంద్ర నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, సమగ్ర శిక్ష,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదానోపాధ్యాయుడు షేక్ సన్నాయుల్లా అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం బాలలకు ప్రత్యేక హక్కులను కల్పించిందని,వాటి పరిరక్షణకు పౌరులు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్బద విద్యాహక్కు చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు బాల బాలికలంతా పాఠశాలల్లోనే ఉండాలని, వారిని పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని, చట్ట ఉల్లంఘనకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షిస్తామని వివరించారు. బాల బాలికలంతా చక్కని చదువులు చదివి ఉత్తమ పౌరులుగా దేశానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన బాలల హక్కులైనా జీవించే హక్కు,అభివృద్ధి చెందే హక్కు,రక్షణ హక్కు, భాగస్వామ్యపు హక్కులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,ఉపాధ్యాయులు శ్రీలత, నారాయణ, జయరాం,అనురా ధ, గుడ్ హెల్ప్ ప్రతినిధి రాజేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపండి

**నర్సింగ్ సాంబయ్య**

**మంచినీటి సమస్య వచ్చి నేటికి నెల రోజులు**

**అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదు**

**చైర్మన్ గుత్తి కొండయ్య**



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 20)

పామూరు పట్టణంలోని కనిగిరి రోడ్డు నందు ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నెలరోజుల నుంచి మంచినీళ్లు ప్లాంట్ (ఆర్ఓ ప్లాంట్) రిపేరు వచ్చింది. చైర్మన్ గుత్తి కొండయ్య పై అధికారులకు సమస్యను ఎన్నిసార్లు తీసుకువెళ్లిన వాళ్ళు ఎటువంటి స్పందన ఇవ్వకపోవడం చాలా బాధ కలిగిస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు అధికారులు తొందరగా స్పందించి పిల్లలకు తాగునీటి సమస్య లేకుండా చేయాలని చైర్మన్ గుత్తికొండయ్య కోరారు. తాగునీరు లేక పిల్లలు రోడ్డు వెంబడి ఉన్న షాపులలో కొనుక్కుని వచ్చి తాగుతున్నారు . ఈ సమస్యని అతి త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నర్సింగ్ సాంబయ్య, పిల్లలు ఉన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గద్దె ఏడుకొండలు దంపతులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 20)

పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ గావించిన ప్రముఖ వైద్యులు గద్దె ఏడుకొండలు దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుడు సాయి త్రినాథ్ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

# భీమవరం-1 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి**



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 20)

ఉలవపాడు మండల పరిధిలోని భీమవరం-1 రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరి నారుమడి తయారీ విధానం విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యం మరియు జీవ సిలింద్ర నాసిని వాటి యొక్క ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు పిఎం కిసాన్ నగదు జమకాని రైతుల సమస్యలను తీసుకొనడం జరిగింది. పంట నమోదు మరియు మరియు వరి క్రాప్ ఇన్సూరెన్స్ రబీ 2024-25 కాలానికి రూ.215 ఒక ఎకరానికి ప్రీమియం చెల్లించినట్లయితే రూ.43,000 ఒక ఎకరానికి ఇన్సూరెన్స్ చేయబడుతుంది. అని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేడిద రాజమ్మ, వ్యవసాయ అధికారిని బి. తిరుమల జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఏ అంజయ్య, మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు కె. శ్రీ చరిత, డి. వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులను గ్రంథాలయాల వైపు నడిపించాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా










(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)

విద్యార్థులను గ్రంథాలయాల వైపు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక రేబాలవారివీధిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ నేటి డిజిటల్ ప్రపంచంలో మునిగిపోయిన మన పిల్లలకు సమాజంలో ఎలా జీవించాలో నేర్పించే గ్రంథాలయాలను పరిచయం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులందరూ ప్రతిరోజూ కొంత సమయం పుస్తకాల పఠనం కోసం కేటాయించాలని సూచించారు. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. సమాజంలో ఎలా జీవించాలో నేర్పించేవి గ్రంథాలయాలన్నారు. మన జాతి సంపద గ్రంథాలయాలని, గ్రంథాలయాల పూర్వవైభవానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి డిజిటల్ ప్రవాహంలో కొట్టుకుపోతున్న విద్యార్థులకు మానవ విలువలు నేర్పించడం, పూర్ణ వికాసవంతులుగా మార్చేందుకు గ్రంథాలయాలు అత్యంత అవసరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులందరూ పిల్లలను గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలను పఠించేలా ఉత్తమ విలువలు గల పౌరులుగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. తొలుత నటరాజ డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గిన్నిస్ బుక్ రికార్డు పురస్కార గ్రహీత సాధన్ అత్యద్భుతంగా ప్రదర్శించిన యోగాసనాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులకు మహాత్మాగాంధీ సత్యశోధన, ఆత్మకథ పుస్తకాలను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ వి నాగేంద్ర రావు, నటరాజ నృత్య అకాడమీ శిక్షకురాలు త్రిపుర, ఉత్తమ గ్రంథ పాలకురాలు మంజుల, సౌత్ ఇండియా యోగ గోల్డ్ మెడలిస్ట్ కే సమత, సతీష్ కుమార్, పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిస్సైన ల్యాప్‌టాప్ అప్పగింత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)

చెన్నైకి చెందిన ఎం.విశగన్ ఇతను హైదరబాద్ నందు సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తారు. రోజూ హైదరాబాద్ నుంచి చెన్నై వెళుతూ బస్ నుండి ఒంగోలు ఆర్టీసీ డిపో నందు టిఫిన్‌కు దిగి కొద్ది సేపటి తరువాత వచ్చి చూసుకొనగా బ్యాగ్ కనపడలేదు. అందులో కంపెనీకు చెందిన లాప్టాప్ కలదు. సదరు విషయం పోలీస్ ఓపీ వారికీ తెలియ జేయగా వారు విచారించి వెంటనే బ్యాగ్,లాప్టాప్ సదరు వ్యక్తికి వన్ టౌన్ సీఐ నాగరాజు అప్పగించారు.

# ఎల్ కోట ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ 2



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 20)

మండలంలోని లక్ష్మీ కోట గ్రామం లో అంగన్వాడీ కేంద్రాన్ని , ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ శర్వాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలను, పాఠశాల వసతులు,సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, బోధనోపకరణాలను వినియోగిస్తూ బోధించడం ద్వారా విద్యార్థులలో ఆసక్తిని, గ్రాహక శక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాలను రుచి చూసి నిర్వాహకులకు సూచనలు,సలహాలు ఇచ్చారు.డొక్కా.సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాల రుచి, నాణ్యతలలో రాజీపడవద్దని సూచించారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పద్మావతి దేవి, ప్రధానోపాధ్యాయిని జి.అభిగైల్, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

# కాణిపాక వరసిద్ధి వినాయకుని సన్నిధిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 20)

చిత్తూరు జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఐరాల మండలం వెలసి ఉన్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ చైర్మన్, టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, గుత్తి మహేష్, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి రమణయ్య, పోలు బాల గురువారెడ్డి , వేముల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగనన్నని కలిసిన లింగంగుంట్ల భాస్కర్



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 20)

మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లింగంగుంట్ల భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసారు.

# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు

## మార్కాపురం డిఎస్పి యు నాగరాజు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 20)

యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్కాపురం డిఎస్పి యు, నాగరాజు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిషేధంపై దరిమడుగు గ్రామంలోని ఏ వన్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ షంషీర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో డిష్ నాగరాజు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం డిఎస్పి మాట్లాడు తూ చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. ఎన్‌డీపీ ఎస్ యాక్ట్-1985పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు తప్పవని హెచ్చరించారు. మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల సుబ్బారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అంది స్తామన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మహిళలు తలపై నేరాలు పాల్పడినచో కట్ల చర్యలు తప్పు అన్నారు ట్రాఫిక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ప్రిన్సిపాల్ జి.లక్ష్మి , టీవీ సుధారాణి ఆధ్వర్యంలో అసిస్టెంట్ లైబ్రరీ జి. ఎల్. శివ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మన గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదివి చక్కని పుస్తక విశ్లేషణ చేసినటువంటి విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లైబ్రరీ ఏరియన్ శివకుమార్ మాట్లాడుతూ మన గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు, తరగతులకు చెందిన రిఫరెన్స్ పుస్తకాలు, వివిధ దిన పత్రికలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మన కళాశాలలో నిర్వహించే వివిధ పోటీలలో పాల్గొలసినదిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 నాటికల్లా కాటిల్ షెడ్లు పూర్తి చేయాలి

## డ్వామా పిడి జోసఫ్ కుమార్ ఆదేశం

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, నవంబర్ 20)

డ్వామా పరిధిలో గ్రామాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా క్యాటిల్ షెడ్లను డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని డ్వామా పిడి జి జోసఫ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జరు గుమల్లి మండలంలో డ్వామా పర్యవేక్షణలో అమలు జరుగుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చింతల పాలెం గ్రామం లో చేపట్టి అమలు చేస్తున్న మహాత్మా గాంధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి చేపట్టిన మురుగునీటి పారుదల పనులు,క్యాటిల్ షెడ్‌ల నిర్మాణం,రైతు వారి కుంటల నిర్మాణం,మొక్కల పెంపకం, ప్రతి ఇంటికి సోక్ పిట్స్ మంజూరు తీసుకుని వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ముందుగా గ్రామంలో జరుగుచున్న పనులను పరిశీలించి స్థానిక అధికారులు, సిబ్బంది తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎపిడి వెంకట స్వామి, ఎంపిడిఓ రమణ మూర్తి తో కలసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ లతో అభివృద్ధి పనుల పై సమీక్షించారు. మండలానికి మంజూరు అయిన కాటిల్ షెడ్స్ మొత్తం 50డిసెంబర్ 15 నాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. అవకాశం ఉన్న ప్రతి చోట రైతువారి కుంటలు నిర్మాణం చేయాలను, ప్లాంటేషన్ వర్క్స్ పేమెంట్‌లు పెండింగ్ లేకుండా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున మంజూరు చేసిన సోక్ పిట్స్ ప్రతి ఇంటికి మంజూరు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎపిఓ నాగరాజు, ఇసి కోటేశ్వరరావు, టిఎలు ఎఫ్ఎలు పాల్గొన్నారు.







# దేవరాజు గట్టు, శివాపురంలో పొలం పిలుస్తోంది



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 20)

మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో దేవరాజు గట్టు రైతు సేవ కేంద్రం పరిధిలోని దేవరాజు గట్టు , శివాపురం గ్రామ రైతుల పొలాలలో "పొలం పిలుస్తుంది కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారితో పాటు వెటర్నరీ సిబ్బంది, వారు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కంది పంట గురించి మాట్లాడుతూ కంది పంటలో మేలైన రకాలు పురుగులు , తెగుళ్ల నివారణ చర్యలు తెలిపారు.. అదేవిధంగా తంగిరాల పల్లి గ్రామంలోని "కంది పొలంలో పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడుతూ కంది పంటలో శనగ పచ్చ పురుగు, మారుకా మచ్చల పురుగు,కాయ ఈగ మరియు రసం పీల్చే పురుగులు ఎక్కువగా నష్టం కలిగిస్తాయని తెలియజేశారు అవగాహన చర్యలు తెలిపారు.

**శనగ పచ్చ పురుగు :**

శనగ పచ్చ పురుగు కంది పంటలో ఉధృతి ఎక్కువగా ఉంటే పైరు మొక్క తొలి పూత దశలో క్లోరిఫైరీఫాస్ 2ఎంఎల్ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే అవసరాన్ని బట్టి స్పైనోసాడ్ ,డెల్టా మెట్రిన్ వంటి మందులు మార్చి మార్చి అవసరాన్ని బట్టి పిచికారి చేయాలి.

**మారుకా మచ్చల పురుగు :**

ఈ పురుగునే మన వాడుక భాషలో పూత పురుగు గోడ పురుగు లేదా బూజు పురుగు అని కూడా పిలుస్తూ ఉంటాము పోత ప్రారంభ దశలో ఐదు శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనెను ఖచ్చితంగా పిచికారి చేసుకోవాలి దీని వలన రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా పురుగు ఉద్ధృతి నివారించవచ్చు పిల్ల పురుగులు కనిపిస్తే నోవల్యూరాన్ 1%ఎశ్రీ% లేదా థయోడికార్బ్ 1గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి..

**కాయ ఈగ :**

కంది పండించే అన్ని ప్రాంతాల్లో ఈ పురుగు ఎక్కువ నష్టం కలగజేస్తుంది నల్లగా మెరిసే తల్లిగా మామూలుగా చిన్నదిగా ఉంటుంది గింజ గట్టి పడే దశలో అంతర్వాహిక కీటక నాశనం అయిన మోనో్క్రోటోఫాస్ లేదా డైమితో యేట్ లేదా ప్రొఫెనో పాస్ మందులు వాడుతూ ఉండాలి..

**వడలు / ఎండు తెగులు :-**

ఈ తెగులు శిలీంద్రాల ద్వారా వ్యాపిస్తుంది కంది పంట పోతా కాయలు ఏర్పడ దశలో రెండు చెవుల ఆశించిన మొక్కలు పొలంలో గుంపులు గుంపులుగా చనిపోతాయి పంట విత్తనాలు రోజుల్లో కంది చేలో అక్కడక్కడ మొక్కలు ఎండిపోవడం గమనించవచ్చు మొక్కలో కొంత భాగం గానీ వాడి లేదా ఎండి పోతాయి ఈ నెల మధ్య ఆకుపసుపు రంగు వర్ణంగా మారడం ఆకులు పూర్తిగా తెల్లబడతాయి అండి నాకు రాలిపోకుండా కాండాన్ని అంటిపెట్టుకొని ఉంటాయి. దీని నివారణకు ఎల్ఆర్జీ 133 ఎల్ఆర్జీ 105, మారుతి, ఆశ ,లక్ష్మి వంటి రకాలు అదే విధంగా ట్రైకోడెర్మా విరిడి 10 గ్రామ్స్ లేదా థైరాం 3 గ్రాముల విత్తనానికి విత్తన శుద్ధి చేసుకోవాలి.

**వెర్రి తెగులు :-**

ఈ తెగులు వైరస్ వల్ల కలుగుతుంది ఇది ఇరీయోఫీడ్ నల్లి ద్వారా వ్యాపిస్తుంది ఆకుల మీద ఆకుపచ్చ పసుపు వర్ణాలు మిళితమై ఉంటాయి. ఈ వ్యాధి సోకిన మొక్కలకు పూత కాయ రాదు. వ్యాధి నిరోధక ప్రకారం వంటి రకాలు వాడుకోవాలి నల్లి నివారణకు డైకోఫాల్ 5 ఎంఎల్ లేదా నీటిలో కరిగే గంధకం 8 గ్రాములు కలుపుకొని పిచికారి చేయాలని తెలియజేశారు.

అదేవిధంగా ప్రస్తుతం రబీ 2024-25 సీజన్కు సంబంధించిన పంట నమోదు కార్యక్రమం మొదలవుతుందని, జొన్న మిరప మినుము శనగ, బొబ్బర్లు వంటి పంటలేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం రబీ సీజన్ కు సంబంధించిన అసలు బీమా యోజన పథకం కింద మన జిల్లాకు సంబంధించిన నోటిఫైడ్ పంటల కింద మినుము, శనగ, మిరప, జొన్న వరి ,పంటలను ప్రకటించడం జరిగిందని కావున ఆయా పంటలు వేసుకున్న రైతులు మీసేవ నందు ఫసల్ భీమా యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు..

అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ ప్రకృతి వ్యవసాయం వారు దశ పత్ర కషాయం, నీమాస్త్రం వంటి వాటిని తయారు చేసి చూపించే వాటిని వాడుకోవడం వల్ల పురుగులు మరియు తెగుళ్ల మరియు మొక్కల పెరుగుదలకు ఉపయోగపడతాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారీ కే బుజ్జి బాయి, పట్టు పరిశ్రమ సహాయకులు చిన్న, రైతులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 20)

మండల పరిధిలోనే కారుమంచి గ్రామంలో ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తమ సిబ్బంది బుధవారం బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించారు అనుమతులు లేకుండా అక్రమ మద్యం విక్రయిస్తున్న మాధవిని అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుండి ఐదు క్వాటర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమ మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏపీ మాల కార్పొరేషన్ నూతన చైర్మన్‌కి శుభాకాంక్షలు

### బెల్లంకొండ సాయిబాబు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 20)

తాడేపల్లిలో ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు గిద్దలూరు నియోజక వర్గం జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు,జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సుదన్ రెడ్డి,అలిశెట్టి వెంకటేశ్వర్లు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై యువత దృష్టి పెట్టాలి

### కొండపి సీఐ సోమశేఖర్



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 20)

సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థిని, విద్యార్థులు దృష్టి సారించాలని కొండపి సీఐ సోమశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్రిపూడి జూనియర్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో సిఐ సోమశేఖర్ వాహన ప్రమాదాలపై, సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ లను, సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అన్నారు. సోషల్ మీడియాలో ఎవరైనా అసాంఘిక న్యూస్ ఉపయోగించినప్పుడు పోలీసులు దృష్టికి తీసుకురావాలని కోరారు. సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని వాటిని పూర్తిగా నిషేధించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్, లెక్చలేర్లు తదితరులు ఉన్నారు.

## అక్రమ కేసులు శాశ్వతం కాదు...!

### జగనన్న పై నా అభిమానం మాత్రం శాశ్వతం

### యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 20)



యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై తెలుగుదేశం పార్టీ అక్రమంగా అన్యాయంగా నాలుగు కేసులు పెట్టారు. ఈ అక్రమ కేసులపై విజయవాడ జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ. నా నియోజకవర్గ ప్రజలకు నా మాట జగనన్న మీద నా మీద 100 శాతం ప్రేమ అభిమానాలు నమ్మకం ఉన్న మాట వాస్తవము. కూటమి ప్రభుత్వము నాపై నాలుగు కేసులు పెట్టారని మీరందరూ చాలా బాధపడుతున్నారని, నాకు తెలుసు ఒకపక్క బాధ ఒకపక్క కోపంతో ఉన్నారని తెలుస్తుంది. మీరు అధైర్యపడకండి మీ ప్రేమ అభిమానాలు ఉన్నంతవరకు నాకు ఎలాంటి చెడు జరగదు. మీరు ఎలాంటి భావోద్వేగ్యాలకు గురికాకుండా ధైర్యంగా సమాధానంగా ఉండండి. నాపై కూటమి ప్రభుత్వము పెట్టిన నాలుగు కేసులు నా ప్రజలపై నాకు ఉన్న బాధ్యతను ఇంకా రెట్టింపు చేసింది. నా నియోజకవర్గ ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత కష్టమైనాపడతా ఎన్ని అవమానాలు అయినా పడతా కష్టాలైనా కన్నీళ్లయిన అక్రమ నిర్బంధాలైన అధికార వేధింపులైన బడుగు బలహీన దళిత అభ్యున్నతి కోసం నిరంతరము శ్రమిస్తూ పోరాటాలు చేస్తూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేదాకా మీతో పాటు నేను కూడా శ్రమిస్తాను విశ్రమించను. అని ఆయన అన్నారు. ప్రెస్ మీట్ లో మాట్లాడిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాటలు విన్న నియోజకవర్గ ప్రజలు ఊరువాడ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై ప్రజలు మండిపడుతున్నారు. ఇదేమి ప్రభుత్వం రా.. బాబు మన దేశ చరిత్రలో ఎన్నడూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి ఎంతో మంది ముఖ్యమంత్రి లు మారారు. కానీ ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదు. ఒక ప్రతిపక్ష పార్టీలపై నాయకులపై కార్యకర్తలపై ఇలాంటి తప్పుడు కేసులు, ఇలాంటి దౌర్జన్యాలను ఎప్పుడు కూడా చూడలేదని చంద్రశేఖర్ ప్రభుత్వం పై మండిపడ్డాడు. కేసులకు భయపడే ప్రసక్తి లేదని మీడియా ముఖంగా తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన ఎం3 చిట్టి ముత్యాలు

### మల్టీ కెసినో రెస్టారెంట్ హాజరైన ప్రముఖులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 20)



నెల్లూరులోని చిల్డ్రన్స్ రోడ్డులోని హైవే నుండి నెల్లూరు నగరంలోనికి ప్రవేశించు దారిలో 24/4 వీధిలో ఈరోజు ఎం3(చిట్టి ముత్యాలు) మల్టీ కెసీనో రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఇందులో ప్రముఖులు మెడ చేర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద, కార్పరేటర్ వేనాటి శ్రీకాంత రెడ్డి, పోతి గుట్ట రామనయ్యా నాయుడు, పోతి గుట్ట శ్రీదర్ నాయుడు నలుగురు ప్రముఖులు బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముందుగా రెస్టారెంట్ ప్రారంభానికి బాబు, వారి మిత్రులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ రెస్టారెంట్ పెట్టడానికి మొదట్లో బాబు చాలా ఇబ్బంది పడ్డాడు అని అటకాలకు మనసులో అనుకున్నది సాధించి రెస్టారెంట్‌ని పెట్టారు. నెల్లూరు అంటేనే నాణ్యమైన రుచులకు, వంటలకు ఇల్లు అని పెద్దలు అంటారు. అటువంటి నెల్లూరు నగరంలో నూతనంగా ప్రారంభమైన రెస్టారెంట్ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను. బాబు ముందు ముందు ఇంకెన్నో బ్రాంచీలు ఓపెన్ చేసి వాటిని కూడా చక్కగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెస్టారెంట్ ఓనర్ బాబు మాట్లాడుతూ ముందుగా రెస్టారెంట్ ఓపెనింగ్ కి వచ్చిన ప్రముఖులు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద, కార్పరేటర్ వేనాటి శ్రీకాంత రెడ్డి, పోతి గుట్ట రామనయ్యా నాయుడు, పోతి గుట్ట శ్రీదర్ నాయుడు నా హృదయపూర్వక ధన్యవాదములు అన్నారు. ఈ రెస్టారెంట్ పేరులో చిట్టి ముత్యాలు అనే పేరు గురించి ఇది తెలుసుకోవాలి ఇవి గుజరాత్ లో చాలా ప్రాధాన్యమైన బియ్యము వాటిని గుజరాత్ నుండి ఇక్కడికి ఎక్స్పోర్ట్ చేసి మీకు కొత్త రకమైన రుచులు అందించాలని నా ప్రయత్నం. మా యొక్క మొదటి బ్రాంచు సింగపూర్లో ఉన్నది ఇది నాకు రెండవ బ్రాంచ్ నేను పుట్టిన నా నెల్లూరులో నా రెండో బ్రాంచ్ ని ఘనంగా ప్రారంభించుకోవడానికి ఎంతో సంతోషపడుతున్నాను ప్రజలందరూ విచ్చేసి మా ఈ యొక్క రెస్టారెంట్‌ను ఆశీర్వదించాలని కోరుతున్నానని పేర్కొన్నారు.



## కోనంకి రమణయ్యను పరామర్శించిన కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 20)

కనిగిరి మండలం పునుగోడు పంచాయతీకి చెందిన కోనంకి రమణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎడమ కాలు కోల్పోయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,లక్కిరెడ్డి హనుమారెడ్డి, పొనుగోడు సర్పంచ్ తిమ్మయ్య, వెలిగండ్ల సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, గొబ్బెల్ల శ్రీను,కొండారెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బెల్లంకొండ కాలేజీ ప్రిన్సిపాల్‌కు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 20)

మండలంలో ఉన్న బెల్లంకొండ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టీ నాయుడుకి గత నెల అక్టోబర్ 27,28 తేదీల్లో సిద్వి ఫౌండేషన్, విశాఖ పట్టణం వారు నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ కాఫరెన్స్ ఆన్ మల్టీ డిసిప్లినరీ ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఇన్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ -2024 (ఐసీఎంఐఆర్టీఎం-2024) అండ్ ఇంటర్నేషనల్ అవార్డు సెర్మోనీ ఏక్తా -2024 నందు బెస్ట్ ఫ్యాకల్టీ ఫర్ టీచింగ్ ఇన్నోవేషన్స్ అవార్డు అందుకున్నందుకు గాను బెల్లంకొండ కాలేజీ మేనేజ్మెంట్ డాక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొని అభినందించారు.

## థాంక్యూ ...డిప్యూటీ సీఎం

### పవన్ కళ్యాణ్‌కి

### ఆప్కోస్ ఉద్యోగుల ధన్యవాదాలు





(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 20)

తాము అడగ్గానే జీతాల సమస్యకు పరిష్కారం చూపినందుకు ధన్యవాదాలంటూ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌ను మెడికల్ డిపార్ట్మెంట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు బుధవారం కలిశారు. మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు 2, 3 నెలలుగా జీతాలు రావట్లేదనే విషయాన్ని నెల రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని మాట ఇచ్చిన ఆయన సంబంధిత శాఖలతో సంప్రదింపులు జరిపి వారికి జీతాలు అందేలా ఆదేశాలిచ్చారు. దీనిపై సంబంధిత అధికారులు ఆమోదం తెలపడంతో, ఆప్కోస్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద చేరుకొని థాంక్యూ డిప్యూటీ సీఎం సార్ అంటూ ధన్యవాదాలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# డార్విన్ మెడికల్ షాపులో చోరీ

### నగదు మాయం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)
ఒంగోలు పట్టణంలోని రాం నగర్ నాలుగో లైన్ లోని డార్విన్ మెడికల్ షాపులో 2 గంటల సమయంలో దొంగలు పడ్డారు. ఉదయం షాపు తెరవడానికి వచ్చిన యజమాని అప్పటికే షాపు తాళాలు తెరిచి ఉండటంతో షాక్ అయ్యారు. షాపులోకి వెళ్లి యజమాని పరిశీలించగా క్యాష్ కౌంటర్‌లోని నగదు కనిపించడం లేదని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ ఫుటేజీ పరిశీలించగా దొంగ డూప్లికేట్ తాళాలతో షాపు తెరిచి దొంగతనం చేసినట్లు తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు ప్రారంభించారు.

# ఎంపీ మాగుంట పర్యటన వివరాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)
ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 21వ తేదీన జరిగే పర్యటనా కార్యక్రమ వివరాలు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించారు. ఉదయం 08గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 11గంటలకు ఒంగోలులో ప్రకాశం భవనంలో కలెక్టర్ వీడియో కార్యాలయంలో జరుగు " ప్రపంచ మత్యకారుల దినోత్సవం" కార్యక్రమములో జిల్లా కలెక్టర్‌తో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 1గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 5గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 6గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో క్రీడా కుసుమాలు

### ప్రిన్సిపల్ ప్రోత్సాహంతో ముందుకు దూసుకోపోతున్న బాలికలు





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 20)
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలోని విద్యార్థులు ఉప్పలపాడు లో జరిగినటువంటి జోనల్ మీట్ ఆటల పోటీల్లో విజయ పతకాన్ని ఎగరవేశారు. ఈ విజయానికి కారణం అయిన ప్రిన్సిపల్ పి. గురు ప్రసన్న , వైస్ ప్రిన్సిపాల్ అయిన సి రేచల్ వాణి వీరికి సరైన సమయంలో సరైన కోచింగ్ ఇచ్చి ఆడించినటువంటి పిఈటి సుధా, ప్రసన్న వచ్చే అన్ని క్రీడలో ఆడినటువంటి విద్యార్థిని తల్లిదండ్రులు వీరిని ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేశారు.

**విజయం సాధించిన క్రీడలు**

100 మీటర్స్ ,200 మీటర్స్, రిలే 4100,జావలిన్ త్రో, షాట్ పుట్ జూనియర్స్ అండ్ సీనియర్స్, లాంగ్ జంప్ ,అండ్ హై జంప్, లో వచ్చాయి ఇండివిజువల్ అతల్టిక్ ఛాంపియన్షిప్ వి. పరిమళ సాధించడం జరిగింది. ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ పిల్లలందరినీ అభినందించడం జరిగింది.

# ముంచుకొస్తున్న మతోన్మాదం

**ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలుపరిచే దిశగా బీజేపీ పాలన**
**మతోన్మాదాన్ని నిలువరించేందుకు ఎటువంటి బేషిజాలకు పోకుండా**
**లౌకిక పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలి**
**ఒంగోలు సిపిఐ నగర సమితి సమావేశంలో**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు**
**ఒంగోలు నగర సిపిఐ కార్యదర్శిగా కొత్తకోట వెంకటేశ్వర్లు**
**సహాయ కార్యదర్శులుగా శ్రీరామ శ్రీనివాసులు, ఇస్తర్ల నరసింహ**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)
బిజెపి పాలనలో దేశంలో మతోన్మాదం ముంచుకొస్తుందని, దానిని నిలువరించేందుకు కమ్యూనిస్టులు సమరశీల ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. సిపిఐ ఒంగోలు నగర సమితి సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గుజ్జుల ఈశ్వరయ్య హాజరై మాట్లాడుతూ బిజెపి దేశంలో ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా పాలన సాగిస్తుందన్నారు. ఈపాటికి పలు రాష్ట్రాలలో దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. దీనిని వెలువరించేందుకు దేశంలోని అన్ని లౌకిక పార్టీలు ఇటువంటి బేసిజాలకు పోకుండా ఏకతాటి పైకి రావాలని అన్నారు. బిజెపి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటూ, అధికారంలో కూర్చున్న తర్వాత పోతే పెట్టుకున్న ప్రాంతీయ పార్టీలను కబళించి వేస్తుందన్నారు.ఎన్నికల ముందు విద్యుత్ స్మార్ట్ మీటర్లు రైతుల పాలిట, ప్రజల పాలిట ఉరితాళ్లు అన్న చంద్రబాబు నాయుడుకి అవి నేడు పూలదండలుగా ఎలా మారాయో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు అబద్ధాల పుట్ట అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వాలంటీర్లకు రూ. పదివేల వేతనం ఇస్తామని చెప్పి, నేడు వాలంటీర్ల వ్యవస్థ లేదంటూ బుకాయిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయో చెప్పాలన్నారు. అమ్మకు వందనం పథకానికి నిధులు కేటాయింపు లేదన్నారు. నాన్నకు ఇంధనం పథకం మాత్రం యదేచ్ఛగా అమలవుతుందన్నారు. తక్కువ రేటుకి మద్యాన్ని అందిస్తూ ప్రజల చేత ఎక్కువ మద్యాన్ని తాగిస్తూ తామేదో గొప్ప ఘనకార్యం చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నికలకు ముందు విద్యుత్ భాగాలను మోపము అని హామీ ఇచ్చి, ఇప్పుడు గత పది సంవత్సరాల ప్రత్యక్ష, పరోక్ష విద్యుత్తు భాగాలు రూ. 500 కోట్లు ప్రజలపై మోపేందుకు చంద్రబాబు సన్నాహం చేస్తున్నారన్నారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టుకు ఇచ్చిన నామ మాత్రపు నిధులు సిబ్బంది జీతాలకే సరిపోవు అన్నారు. ఈ విధంగా నిధులు కేటాయిస్తే ప్రాజెక్టు నిర్మాణం మరో 20 సంవత్సరాలు పాటు నత్తనడకన సాగుతుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన, బడ్జెట్ తో సంబంధం లేకుండా వెలుగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పాలనా తీరును మార్చుకోవాలని హితవు పలికారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా కొత్తకోట వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్ శ్రీనివాసులు, ఇస్తర్ల నరసింహ ఎన్నికయ్యారు.

# గోవా పర్యటనలో ఎంపీ మాగుంట









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)
గృహ , పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ పర్యటనలో భాగంగా బుధవారం గోవా రాష్ట్రంలోని పనాజీ లో గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, ఆర్థిక శాఖ, పనాజీ మున్సిపల్ శాఖ, హెచ్‌యుడీసీవో,సీపీడబ్ల్యూడీ, ఎన్‌బీసీసీ, ఎన్‌హెచ్‌బీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ , పలు శాఖలతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ , ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , కమిటీ సభ్యులు హైబీ ఈడెన్ , సాయోని ఘోష్ , మాల రాజ్య లక్ష్మి షా , లవ్లీ ఆనంద్ , డాక్టర్ గుమ్మా తనూజా రాణి , సత్పల్ బ్రహ్మాచారి , కన్వర్సింగ్ తన్వర్ , రాఘవ్ చడ్డా, చామల కిరణ్ కుమార్ రెడ్డి . ఈ సందర్భంగా "స్మార్ట్ సిటీ మిషన్", 'అమృత్ స్కీం", "స్వచ్ఛ భారత్ మిషన్", ప్రధానమంత్రి ఆవాస యోజన, ప్రధాన మంత్రి స్వానిధి యోజన, పలు అంశాలపై గోవా రాష్ట్ర అధికారులతో సమీక్ష జరిపారు.

# వీధికుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 20)
ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో గల కొత్త మామిడిపాలెం వద్ద గల వర్మి కంపోస్ట్ ప్రాంగణంలో వీధి కుక్కల నియంత్రణలో భాగంగా కొన్ని కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల అనిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 30 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటికి సకాలంలో భోజనం, మందులు ఇచ్చి కుక్కలకు ఎటువంటి ఇన్ఫెక్షన్‌లు సోకకుండా తగిన జాగ్రత్తలను పాటించడం జరిగినది. ఆపరేషన్ అయి కోలుకున్న తరువాత రాబీస్ వ్యాక్సిన్ వేసి కుక్కలకు జియోట్యాగింగ్ చేసి తీసుకు వచ్చిన ప్రదేశాలలో మాత్రమే వదలవలసినదిగా సూచించినారు. మేయర్ గంగాడ సుజాత గారి ఆధ్వర్యంలో కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయుపరిసర ప్రాంతరములో కూడా మొక్కలు నాటి సుందర వనంగా తీర్చిదిద్దేల చర్యలు చేపపట్టడం జరిగిందని కమిషనర్ కె . వెంకటేశ్వరరావు తెలియజేయడం జరిగినది. మోనెటరింగ్ కమిటీ, ఎన్.జి.ఓ. లు, పబ్లిక్ అడ్వయిజర్లు, డాగ్ లవర్స్ కూడా కుక్కల కుటుంబ నియంత్రణకు సంబంధించి చేసిన ఏర్పాట్లు మిగతా ప్రాంతాలతో పోలిస్తే చాలా బాగున్నాయి అని కొనియాడినారు. ఒంగోలు నగర్ ప్రజలు కూడా ఈ స్వచ్ఛందంగా వారి వద్ద పెంచుకొనుచున్న కుక్కలను తీసుకుని వచ్చి ఉచితముగా చేయు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లను చేయించి మీ వంతు కృషి చేయవలసినదిగా కోరడమైనది. పై కార్యక్రమము నందు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత , నగరపాలక కమిషనర్ కమిషనర్ కోడూరు వేంకటేశ్వర రావు , అనిమల్ హస్బెండరీ జాయింట్ డైరెక్టర్ కె. బేబీ రాణీ, మున్సిపల్ హెల్త్ ఆఫీసు సి.హెచ్. మనోహర్ రెడ్డి , వెటర్నరీ పాలీ క్లినిక్ డిప్యూటీ డైరెక్టర్, జె. శ్రీనివాస్ , వెటర్నరీ పాలీ క్లినిక్ అసిస్టెంట్ డైరెక్టర్, డాఎం డి. సురేంద్ర ప్రసాద్, అనిమల్, బర్త్ కంట్రోల్ డాఎం యం.వి. సుధీర్ , హెల్ప్ ఫర్ అనిమల్ సొసైటి ప్రెసిడెంట్ సికిందర్ , పీపుల్ ఫర్ అనిమల్ బోర్డు మెంబర్ టి. విష్ణు వర్ధన్ , సేవ్ ది అనిమల్ ఫౌండేషన్ ఫౌండర్ టి. దివ్య, , శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబీ , మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.